నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
ఆదివారం | డిసెంబర్ 17, 2023 | www.navatelangana.com

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జిల్లాకు చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్టు అబ్దుల్ రఫీ జకీ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు.



జర్నలిజంలో 25 ఏళ్ల సీనియార్టీ పూర్తిచేసుకుని 60 ఏళ్ల దాటిన సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ప్రభుత్వ స్థలాల కేటాయింపు ను పూర్తి చేయాలని కోరునట్లు తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఇవ్వాలి

- ఎమ్మెల్యేగా అవకాశాన్ని వదులుకొని
- కాంగ్రెస్ గెలుపు కోసం అవిరాల కృషి
- ఎమ్మెల్సీగా అవకాశమిస్తే నియోజకవర్గ అభివృద్ధి

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధుల కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజ కవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొ ందారు. ఇప్పుడు ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో ఆ సీటు ఖాళీ ఏర్పడింది. ఈ సీటును భర్తీ చేస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కే అవకాశం కల్పిం చాలని నియోజకవర్గ ప్రజలు యువ కులు కోరుతున్నారు. ముఖ్యంగా ఖాళీ అయిన సీటు సైతం గతంలో కల్వకుర్తి కి చెందిన కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. అతను ఎమ్మెల్యే గెలవడం చేత ఎమ్మెల్సీ ఖాళీ అయింది. ఆ స్థానాన్ని సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి చేత భర్తీ చేయాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ ప్రాంతంలో సుపరిచితులు. ఐక్యత ఫౌండేషన్ పేరుతో ఈ ప్రాంతంలో అనేకమందికి ఆర్థిక సహకారాలు అందించారు. ఆవాసాలు లేని చెంచు గిరిజన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటిని నిర్మించారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రజల అసౌకర్యాలను తీర్చారు. పాఠశాలలో తాగునీరు ఫర్నిచర్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు నైపుణ్యతను అభివృద్ధి చేశారు. ప్రజలలో తలలో నాలుక లాగా ఉన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం వస్తుందని అందరూ అనుకున్నారు. అనూహ్య రీతిలో ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి అవకాశం కల్పించారు. దీంతో చేసేది లేక కసిరెడ్డీ నారాయణరెడ్డి గెలుపు కోసం సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కృషిచేసి సఫలీకృతం అయ్యారు. ఖాళీ అయిన ఎమ్మెల్సీ భర్తి విషయంలో పారదర్శకతతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి అవకాశం కల్పించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు.ఉమ్మడి మహబూ బ్నగర్ జిల్లాలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఉన్నాయి. రెండు స్థానిక ప్రజా ప్రతినిధుల కోటాలో అయితే కసిరెడ్డి నారాయణరెడ్డి కూచుకుల్ల దామోదర్ రెడ్డిలు ఉన్నారు. వాణీ దేవి పట్టబద్రుల నుండి నర్సిరెడ్డి ఏవిఎన్ రెడ్డి లుగా గెలి చారు. గవర్నర్ కోటాలో గోరటి వెంకన్న ఉన్నారు. పదవి కాలం ఇంకా ఉంది. కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ నీ సుంకి రెడ్డి రాఘవేందర్ రడ్డి ఎవరు సమంజసమని పలువురు కోరుతున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుమారు 60 నామినేటెడ్ పదవులను రద్దు చేశారు. ఆర్టీసీ ఫుడ్ కార్పొరేషన్ వంటి అనేక పదవులు ఉన్నాయి. వీటిలో ఏదైనా ఒకటి ఇచ్చి న్యాయం చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామానికి చెందిన చాకలి యాదమ్మ(71) వృద్ధురాలు అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి దేవి రంజిత్ గౌడ్, కత్తెర రాములు, సత్యనారాయణ, రామాంజనేయులు, శశిధర్, వంశీకృష్ణ గౌడ్, నరేష్, వెంకటయ్య, రమేష్, శివలింగం, కాశన్న, బాలస్వామి, మల్లేష్, అంజి గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం..

- జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. గ్రామపంచాయతీ పరిధిలోని ఆడపడుచులను ఆదుకోవడమే తన లక్ష్యమని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తాండకు చెందిన రాంజీయ కూతురు రోజా వివాహానికి జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తాను సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి నేటివరకు గ్రామంలో ఏ ఇంట్లో ఆడపడుచు పెళ్లి జరిగిన తన వంతు సాయంగా 15వేలు అందజేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, శంకర్, ఇదమయ్య, చంద్రయ్య, అంజన్ రెడ్డి, ఆడపడుచు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అడవి సంపదపై మాటేసిన ఐటిడిఏ..?

- చెంచుల ఉనికిని కాలరాసే యత్నం
- అడవి ఉత్పత్తుల సేకరణకు అనుమతించాలి
- జిసిసి కొనుగోలు కేంద్రాలు పునరుద్ధరించాలి
- సంక్షేమ పథకాలతో ఆదుకోవాలి
- చెంచు సంఘం జిల్లా నాయకులు ఉడుతనూరి నరసింహ

'నల్లమల అభయారణ్య అటవీ ప్రాంతంలో పచ్చని కొండలు గుట్టల్లో కో కొల్లలుగా ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నదని అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతంలో గత దశాబ్ది కాలంగా పరిశోధనలు పర్యవేక్షణలు హెలికాప్టర్ ద్వారా చక్కెరలు కొట్టడం కొనసాగుతున్నాయి. చెంచుల అభివృద్ధికి పాటుపడుతున్న ఐటీడీఏ సంస్థలు మూసేసి అడవి నుండి చెంచులను తరలించి.. అడవి సంపదపై మాటేశారని పాలు గ్రామాల చెంచులపైకథనం.

నవతెలంగాణ -బల్మూరు

నియోజకవర్గంలో బల్మూరు మండలంతో పాటు అడవి సమీప మండలాలైన మద్దిమడుగు పదరా,అమ్రాబాద్ మన్ననూర్ , లింగాల మండలాల పరిధిలో దట్టమైన అడవి వ్యాపించి ఉన్నది. ఈ మండలాలు అటవీ సమీప మండలాలుగా ఉన్నాయి.ఈ అడవి పరిసర ప్రాంతాలతో పాటు అడవిలో ఎన్నో ఏళ్లుగా చెంచులు కూడా ఆయా ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్నారు. అప్పాపూర్ మొదలు ఎర్ర పెంట అడవుల వరకు చెంచులు చెంచు పెంటలలో విస్తరించి ఉన్నారు. యురేనియం , ఖనిజ సంపద నిధి నిక్షేపాలపేరుతో డిబీర్ సంస్థ ఇప్పటికీ తవ్వకాలకు వచ్చి పోతున్న సంగతి తెలిసిందే. అడవి నుండి చెంచులను తరలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత కొంతకాలంగా గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు ఈ ప్రాంత ప్రజల ఆరోపణ. ఇందులో భాగంగానే ఎంతోకాలంగా చెంచుల అభివృద్ధికి పాటుపడుతున్న ఐటీడీఏ సంస్థలు మూసేసి అడవి నుండి చెంచులను తరలించి.. అడవి సంపదపై మాటేశారని పాలు గ్రామాల చెంచులు తెలిపారు. చెంచులు ఎంతో కాలంగా తమ పూర్వీకుల నుండి అడవిలోనే బతుకుతున్నామని అడవికి నష్టం జరగకుండా కాపాడుతున్నామని అయినా చెంచులను తమ ఉనికిని గత కొంతకాలంగా అణచివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండలంలోని ఆయా గ్రామాల చెంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ మండలంలోని







చెంచుగూడెం గ్రామం గతంలో చెంచుగూడెంకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరి అనే అటవీ ప్రాంతంలో నివసించే వారని.. వారిని గత 20 సంవత్సరాల క్రితం అక్కడినుండి ప్రభు త్వం వారు బలవంతంగా అడవిని ఖాళీ చేయించి మైదాన ప్రాంత ఏరియాలో (చెంచుగూడెం) చెంచులను నివాసముండేలా చేశారని ఆ గ్రామస్తులు తెలుపుతున్నారు. రామగిరి గ్రామంలో ఉన్న తమ వ్యవసాయ భూములను ఇళ్లను వదులుకొని రావాల్సి వచ్చిందని తెలిపారు. చెంచులు చేసేది లేక చెంచుగూడెంలోనే ప్రస్తుతం ఉంటున్నామని తెలిపారు. ఉపాధి కోసం అడవిని నమ్ముకుని బతికే వాళ్ళమని అడవిలో దొరికే ఆయా కాలాల పండ్లు ఫలాలను సేకరించేవారమని జీవనం పోసుకునే వారమని తెలుపుతున్నారు. గత పది సంవత్సరాలుగా అడవిలోకి వెళ్లడం లేదని అడవిలోనికి రాకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకట్ట వేశారని.. అడవి చుట్టూత కాలువలు కందకాలు తీసి పెట్టి తమకు అన్యాయం చేశారని వాపోతున్నారు. జీవనోపాధిని కోల్పోయామని.. ప్రస్తుతం చెంచులు తమ వృత్తులను సైతం పూర్తిగా మరిచిపోయామని వాపోతున్నారు. గ్రామాలలో చెంచులకు ఉపాధి కరువై ఇతర ప్రాంతాలకు వలసపోవుడు తప్పడం లేదని, స్థానికంగా గ్రామాలలో ఎలాంటి ఉపాధి అని చేసేందుకు వ్యవసాయాలు గాని లేవని ఆయా గ్రామాల చెంచులు విచారం వ్యక్తం చేస్తున్నారు.గతంలో చెంచులు సేకరించిన అడవి ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా మండలంలోని కొండనాగుల గ్రామంలో జిసిసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అవి గత పది సంవత్సరాలుగా మూతపడి ఉన్నాయని చెంచులు తెలిపారు. చెంచులను అడవిలోకి వెళ్లనీక పోవడంతో జిసిసి కొనుగోలు కేంద్రానికి అడవి ఉత్పత్తులు రాకపోవడంతో కొనుగోలు కేంద్రం మూతపడిందని తెలిపారు. అడవిలో దొరికే బీడీలు చుట్టే తునికాకు విస్తరాకులకు ఉపయోగించే మోదుగ ఆకు తో పాటు తవిసి గొందు, ఇప్ప పలుకు ,కానుగ గింజలు ,సిల్ల గింజలు, కుంకుడు కాయలు, చెంచు గడ్డ, భూచక్ర గడ్డ , పెద్ద ముష్టి ,చింతపండు కాయలు ఎలక్కాయలు, మారేడు కాయలు, నేరేడు పళ్ళు, నక్కేరు వంటి అనేక రకాల అటవీ ఉత్పత్తులు తమకు ఆకలిని తీర్చేవని కొనుగోలు కేంద్రంలో అమ్మితే ఆర్థిక అవసరాలు తీరేవని చెంచులు తెలుపుతున్నారు. గతంలో ఐటీడీఏ ద్వారా చెంచుల సంక్షేమానికి అనేక పథకాలు ఉండేవని వాటిని మళ్లీ కాంగ్రెస్ హయాంలో పునరుద్దరించాలని కోరుతున్నారు. పనులు లేక ఉన్న సమయంలో వేసవి పనులు కల్పించే వారని, వ్యవసాయ పనుల సీజన్లో వ్యవసాయాలు చేసేందుకు విత్తనాలు ఎరువు మందులు వ్యవసాయ పనిముట్లు ఐటీడీఏ సంస్థ ద్వారా అందించేవారు అని గత 10 ఏళ్లుగా అవి కరువయ్యాయని ఏం చేయాలో తోచడం లేదని వాపోతున్నారు

సంక్షేమ పథకాలు అందడం లేదు



గత పది ఎండ్ల నుండి చెంచులకు ఐటీడీఏ ద్వారా ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు. గతంలో ఐటీడీఏ ద్వారా చెంచుల అభివృద్ధి కొరకు చెంచు సంఘం ద్వారా, ఐటీడీఏ ద్వారా పాటుపడేవారము. ఐటీడీఏ ను పునరుద్దరించాలి. నేను గతంలో రాష్ట్ర ట్రైకార్ సంస్థ లో నేను ట్రై కార్ డైరెక్టర్ గా సభ్యునిగా అప్పట్లో ఉండేవాడిని. ఇప్పుడు ఆ సంస్థ ఉన్నదో లేదో తెలువడం లేదు. చెంచులను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవాలని, ఎందుకు మరిచిపోతున్నారు తెలవడం లేదు. మన్ననూరులోని ఐటిడిఏ ఆఫీసు ప్రతిరోజు చెంచులతో నిండి ఉండేదని ఇప్పుడు ఎవ్వరూ అక్కడ లేరు అధికారులు కూడా ఎవరు ఉండరు. ఐటీడీఏ ద్వారా ఇప్పుడు ఏ పనులు కావడం లేదు. గతంలో అన్ని పనులు ఐటీడీఏ ద్వారానే చెంచులకు అందేవి. ఐటీడీఏ ను మళ్లీ తెరిచి చెంచులను వారి అభివృద్ధిని కాపాడాలి.

ఉడుతనూరి నరసింహ చెంచు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బల్మూరు

దళిత గోవిందు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయండి : కేవీపీఎస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గండీడు మండలం మన్సూర్ పల్లి గ్రామంలో అక్టోబర్ 25న హత్యగావించబడ్డ దళిత గోవిందు కుటుంబానికి, ఆర్థిక సహాయము, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశ కల్పించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, మాట్లాడుతూ ఘటన జరిగి 50 రోజులు గడచిన ఇంతవరకు ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం అందలేదని కలెక్టర్ వివరించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం రాకపోవడానికి ప్రధాన కారణం, సోషల్ వెల్ఫేర్ అధికారులు, సి సెక్షన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆర్థిక సహాయం అందలేదని అన్నారు. చాలామందికి ఐదు ఆరు నెలలైనా ఆర్థిక సహాయం అందడం లేదని అన్నారు. హత్య కేసులో ఎఫ్ఐఆర్ మెడికల్ రిపోర్ట్ ఇస్తే 50శాతం ఆర్థిక సహాయమి వ్వాలి. ఇవి ఇచ్చి నెల రోజులైనా ఆర్థిక సహాయం రాకపోవడం అన్యాయం అన్నారు. సి సెక్షన్ అధికారులు ఆర్థిక సహాయానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అడగడం దుర్మార్గం అన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి రూల్స్ గురించి. సంబంధిత అధికారులు



తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. రకరకాల కారణాలతో దళితులకు అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మొగులయ్య, భరత్ తదితరులు ఉన్నారు.

జైహిందా జాతీయ సమ్మేళనం విజయవంతం చెయండి

- జైహిందా జై భారత్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్ దున్న



నవతెలంగాణ- అచ్చంపేట

ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా డిసెంబరు 19వ తేదిన పెన్నానది తీరన పల్లిపాడు గ్రామంలో 102 సంవత్సరాల క్రితం మహాత్మాగాంధీ అమృత హస్తలతో ప్రారంభమైన సత్యాగ్రహ (గాంధీ) ఆశ్రమంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న ప్రతినిధుల జైహిందా 2వ జాతీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని , ప్రతి ఒక్కరూ పాల్గొని జైహిందా జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జైహిందా జై భారత్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్. దున్న పిలుపునిచ్చారు.పట్టణం లోని అమరల వీరుల స్థూపం వద్ద జాతీయ సమ్మేళనం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మేశ్వర్ దున్న మాట్లాడుతు మత సమరస్యమే లక్ష్యంగా మత విద్వేషానికి వ్యతిరేకంగా జైహిందా పని చేస్తుందనీ, దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటు హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన రామ్ ప్రసాద్ బిస్మిల్ - అశ్ఫాఖ్ ఉరి తీసిన రోజు డిసెంబర్ 19 నుండి జనవరి 30 గాంధీ వర్ధంతి వరకు దేశ వ్యాప్తంగా హిందూ ముస్లిం ఐక్యత మత సమరస్య కార్యాక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ ..మత విద్వేషం లేని సమాజం కోసం మనం అందరం కృషి చెయ్యాలని, మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు నిలబడాలనీ కోరారు. అదే విధంగా జాతీయ సమ్మేళనానికి నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మేధావులు మత సమరస్యం కోరుకునే వారు అధిక సంఖ్యలో తరలి రావాలి అని పిలునిచ్చారు.

ఉరి వేసుకుని వివాహిత మృతి..

- కుటుంబ కలహాలే కారణం అంటున్న స్థానికులు.

నవతెలంగాణ - ఊరుకొండ

కుటుంబ కలహాల కారణంగా వివాహిత మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డి.లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన అపర్ణ (24)ను గత మూడు సంవత్సరాల క్రితం ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొత్త మహేష్ కు ఇచ్చి వివాహం జరిపించినట్లు తెలిపారు. వారికి రెండు సంవత్సరాల కూతురు ఉంది. గత సంవత్సర కాలంగా అపర్ణ పొత్తికడుపు నొప్పి, స్త్రీలకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఉండగా భర్త పలుచోట్ల డాక్టర్లకు చూపించాడు. అయినప్పటికీ రోగం నయం కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అపర్ణ శుక్రవారం సాయంత్రం తమ వ్యవసాయ పొలంలోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఓ కూతురు ఉన్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలందరికీ తెలపాలి

- కేంద్రమంత్రి మహేంద్ర నాథ్ పాండే.
- పథకాలను ప్రారంభం
- పెద్దయి పల్లిలో పచ్చ జెండా ఊపిన కేంద్రమంత్రి.

నవతెలంగాణ- బాలానగర్

దేశంలోని ప్రజలందరికీ 2047 నాటికి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడం ద్వారా అన్ని రకాలుగా దేశాన్ని అభివృద్ధి చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే అన్నారు. శనివారం అయన మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంబాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కై ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ శాసనసభ ఎన్నికల కారణంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించ లేకపోయిన రాష్ట్రాలలో ఈ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించిన అనంతరం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే పెద్దాయ పల్లిలో మాట్లాడారు. దేశంలోని ప్రతి పౌరుడు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో 2047 నాటికి ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్న ఉద్దేశంతో వికసిత్





భారత్ సంకల్ప యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరించడమే కాకుండా కొత్త లబ్ధిదారులను ఈ పథకాల కింద గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశం ముఖ్యం అని తెలిపారు. నవంబర్ 15న జార?ండ్లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, కొత్తగా ప్రారంభమైన 4 రాష్ట్రాలలో జనవరి 26 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్కువమంది గిరిజనులు ఉన్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని పెద్దాయపల్లిలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోని 270 జిల్లాలలో గిరిజనులు ఎక్కువగా ఉన్నరని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల గురించి వివరిస్తూ ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద తెలంగాణలో 12 లక్షల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రెండున్నర లక్షల మందికి లబ్ధి కలిగించామని , హర్ ఘర్ జల్ కింద 54 లక్షల ఇళ్లకు నల్ల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, కింద 1,30 వేల కొత్త ఖాతాలను ప్రారంభించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. పీఎం స్వనిది కింద 881 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించామని, ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల బీమా చేయించుకున్న వారు 50 కోట్ల మంది దేశంలో కవర్ అయ్యారని తెలిపారు. దేశంలోని 120 జిల్లాలలో జన ఔషధ ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని, పీఎం ముద్ర కింద 51 కోట్ల మందికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని మంత్రి వివరించారు.జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మహబూబ్నగర్ జిల్లాలో 6 వాహనాల ద్వారా అన్ని గ్రామాలను కవర్ చేయడం జరుగుతుందని ,వీడియోలు, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేసి ఆయా పథకాల కింద లబ్ధి పొందేలా చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్ జాయింట్ సెక్రెటరీ వేద వీర్ ఆర్య, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ యాదయ్య, మాజీ శాసనసభ్యురాలు డీకే అరుణ గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి పశువైద్యాధికారి రఘురాం , ఉప తాసిల్దార్ కాశిరెడ్డి దేవేందర్ వివిధ శాఖలకు చెందిన ట్యాంకర్ రీజినల్ మేనేజర్లు పలువురు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

విద్యార్థులు పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ -వీపనగండ్ల
పదవ తరగతిలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో నరహరి అన్నారు మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డిఇఓ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తిన్నారా అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులను ఏడు గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఐదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు కృష్ణయ్య బాలు మౌలానా రాధ సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నేడుఉచిత మెగా వైద్య, రక్త దాన శిబిరం



నవతెలంగాణ -వనపర్తి : పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మధుకర్ స్వామి డిసిపి 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి హైదరాబాద్ లోని ప్రముఖ వైద్య బృందాలైన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్, కిమ్స్ ,అవిర సంతాన సాఫల్యత కేంద్రం వారు, అనేకమైన వైద్య బృందాలు వచ్చి కళ్ల , ముక్కు ,నోరు, గుండెకు సంబంధించిన అన్నిరకాల చర్మవ్యాధులకు, స్త్రీ వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు , ముఖ్యంగా కంటికి సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితమైన అద్దాలు పంపిణీ, ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయించడం జరుగుతుందని, అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు కూడా ఉచితంగానే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, అందరూ కూడా ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ- వనపర్తి రూరల్
ఈనెల 11వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకృష్ణ స్టేడియంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ అండర్ 14 బాలికల విభాగంలో వనపర్తికి చెందిన పి శ్రీ వర్షిని శ్రీ చైతన్య స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న అమ్మాయి అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 16 17 18 తేదీలలో కామారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ జవహర్ బాబు పిఈటి మదన్ అనెల్ తెలిపారు ఎంపికైన విద్యార్థిని ని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు మా పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మన సస్కృతి సంప్రదాయాల గురించి విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి పండుగను సాంప్రదాయ పరంగా మా పాఠశాల యందు జరుపుకోవడం జరుగుతుందని వీటి ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అదేవిధంగా చదువులో కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించడం జరుగుతుందని చదువుతోపాటు క్రీడలు కడాఆ అవసరమని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు వివిధ ప్రతిభలలో తమ యొక్క ప్రత్యేకతను చూపువచ్చునని అయన అన్నారు

పబ్లిక్ సెక్టార్తో దేశ ఉనికిని కాపాడాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వనపర్తి లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 22వ జనరల్ కాన్ఫరెన్స్



నవతెలంగాణ- వనపర్తి : దేశంలో ఉన్న అతిపెద్ద పబ్లిక్ సెక్టార్లైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వే వంటి వాటిని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడంతోనే దేశ ఉనికిని కాపాడుకోవచ్చు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్జీ గార్డెన్స్ లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 22వ జనరల్ కాన్ఫరెన్స్ ను శనివారం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్కు యూనియన్ నాయకులతోపాటు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎల్ఐసి పబ్లిక్ సెక్టార్ అంటే తనకు చాలా ఇష్టమని, తన గృహ నిర్మాణానికి ఎల్ఐసి సహకారం తీసుకున్నానని ఆయన గర్వంగా తెలిపారు. పబ్లిక్ సెక్టార్ సంస్థలను కాపాడుకోవడం అంటే ఈ దేశ ఉనికి కాపాడుకోవడం మేనని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ ప్రపంచములో ఎల్ఐసి నాల్గవ పబ్లిక్ సెక్టార్ సంస్థగా ఎదిగిందని గుర్తు చేశారు. సామూహిక ప్రయోజనాలు తగ్గి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పెరిగాయన్నారు. సామూహిక ప్రయోజనాలపై చైతన్యం తీసుకురావలసిన బాధ్యత క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పబ్లిక్ సెక్టార్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎల్ఐసి యూనియన్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం తమ వనపర్తిలో నిర్వహించినందుకు యూనియన్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాకు చెందిన ఎల్ఐసి యూనియన్ నాయకులు, వివిధ ప్రాంతాల హాజరైన సంఘాల నాయకులు, స్థానిక సిఐటియు నాయకులు పుట్ట ఆంజనేయులు, గోపాలకృష్ణ మండ్ల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



పెబ్బేరు;పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన గుడిసె మనీష వయస్సు - 27, ఈనెల ఆరవ తేదీన వనపర్తిలో ప్రసవం అయ్యి కవలలకు జన్మనిచ్చి,, ఆరోగ్య సమస్యలు రావడంతో మహబూబ్నగర్ నుంచి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యి 8 రోజులు మృత్యువుతో పోరాడుతూ 16 తేదీ తెల్లవారుజామున 4 గంటలకు చనిపోవడం జరిగిందని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ తెలిపారు. ఈవిషయాన్ని స్థానిక నేతలుఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారి కుటుంబానికి భరోసాగా ఆర్థిక సహాయం? 5000(అయిదు వేలు)ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు.అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బోధన్ ఎల్లస్వామి కి 5000 నగదు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడు, గ్రామ అధ్యక్షుడు రంగన్న యాదవ్, బోరింగ్ శ్రీనివాసులు,తాండూరు ఎల్లస్వామి,జి.శ్యాంసుందర్,మహదేవ్ యాదవ్,జి.అశోక్ కుమార్,గోవింద్,కొనింటి అశోక్,సైదు మన్యం,తదితరులు పాల్గొన్నారు

వికసిద్భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి
- జెండా ఊపి ఐఈసి వాహనం ప్రారంభం



నవతెలంగాణ -వనపర్తి : వికసిత్ భారత్ సంకల్ప యాత్రను వనపర్తి జిల్లాలో విజయవంతం చేయాలనీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండలంలోని పెద్ద గూడెం గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సంచాలకులు రాజీవ్ కుమార్ మిశ్రా, ప్రోగ్రాం నోడల్ అధికారి పి.డి. డి. ఆర్.డి. ఒ నర్సింహులు, గ్రామ సర్పంచ్ కొండన్న తో కలిసి ఐ. ఈ.సి. వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించడం, వాటి పై అవగాహన కల్పించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢీల్లి నుండి వర్చువల్ ద్వారా జెండా ఉపి యాత్రను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా మర్చెందకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాకు కేటాయించిన రెండు యాత్ర వాహనాలు రోజుకు రెండు నుండి మూడు గ్రామాలు తిరుగుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు





అవగాహన కల్పిస్తూ, లబ్దిదారుల నుండి వారి మాటల్లో ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ జనవరి 26 నాటికి యాత్ర ముగుస్తుందన్నారు. అనంతరం రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే డ్రోన్ ప్రదర్శనను ప్రదర్శించారు. పిడి.డిఆర్డి.ఎ నర్సింహులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, గ్రామ సర్పంచ్ కొండన్న, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కాలర్స్ కాలేజీలో ఈవ్ టీజింగ్ పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ- వనపర్తి రూరల్
వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో శనివారం నాడు జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం,ఐటి కోర్ టీం,ఎస్సైలు,మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలపై ఈవ్ టీజింగ్ మూధనమ్మకాలు బాల్యవివాహాలు మహిళ రక్షణ సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏ హెచ్ టి యు ఇన్చార్జ్ ఎస్సై అంజాత్ , ఐటీ కోర్ ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి అదిలా పనిచేస్తుంది షీ టీం ని ఎలా సంప్రదించాలి అనే విషయాలను వివరించారు యు టీజింగ్ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ ఉమెన్ హెల్ప్ డెస్క్ లు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు వంటి వాటిపై సవివరంగా వివరించారు విద్యార్థులు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని అదేవిధంగా ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉందని మీయొక్క సమాచారాన్ని రక్షించుకోండని సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాక్ చేస్తున్నారు మీ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దని సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన రక్షణ మరియు భద్రతల గురించి తెలుసుకొని చేయాలని అదేవిధంగా చిన్న పిల్లలను పెట్టి చాకిరి నుండి బయటికి వచ్చే విధంగా చేయాలని బాల్యం యొక్క అందమైన జీవితాన్ని ఆహ్లాదకరంగా గడిపే విధంగా మల్చుకోవడానికి బాటిల్ వేయాలని ఎవరైనా బాలల చేత పనులు చేస్తే వారు బాల కార్మిక చట్టం కింద శిక్షారులు అవుతారని 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకోకూడదని గృహాలలో పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్న వారు కూడా శిక్షారులు అవుతారని వారు తెలిపారు ఎవరైనా తమ ప్రాంతాలలో పనిచేస్తున్నట్లు తెలిస్తే 108కి సమాచారం అందించాలని వారు కోరారు బాల్య జీవి తం అందమైన జీవితం అని పిల్లలను మంచి పౌరు లుగా తీర్చిదిద్దాలంటే బాల్యం ఎంతో ముఖ్యమైన దని అతి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ప్రస్తుత సమాజంలో మహిళలు పురుష లతోపాటు సమానంగా పోటీ పడుతున్నారని ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నత మైన ఉద్యోగాలు సాధించాలని వారు కోరారు ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్ 100 కు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారు కోరారు.మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయం లో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని మానవ అక్రమ రవాణాను నిర్మూలిం చడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూని ట్ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఆకతా యిల వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదు రైన వెంటనే మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 1091 లేదా 181 పరిపాలన చైల్డ్ హెల్ప్ లైన్ వన్ జీరో నైన్ ఎయిట్ లేదా డబల్ వన్ టు కు సమాచారం ఇవ్వా లని సైబర్ క్రైమ్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు మీ వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు

అన్నీ మున్సిపాలిటీలను బలోపేతం చేస్తా

- జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్



నవతెలంగాణ- వనపర్తి
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను బలోపేతం చేసి జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ అన్నారు. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా నియమితులైన సంచిత్ గాంగ్వార్ ఐ. ఎ.ఎస్.(2021 బ్యాచ్) శనివారం ఐ.డి. ఒ.సి లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు లోకల్ బాడీస్ బాధ్యతలను సి.టి.సి పై సంతకం చేసి నూతన అదనపు కలెక్టర్ గాంగ్వర్ కు బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు జిల్లాకు అదనపు కలెక్టర్ గా నియమితులైన సంచిత్ గాంగ్వర్ కు కలెక్టరేట్ ఎ. ఒ. భాను ప్రకాశ్ , డి.ఆర్.డి. ఒ పి. డి. నర్సింహులు ఇతర అధికారులు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలు, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పూల మొక్కలు అందించి స్వాగతం చేసిన వారిలో ఉన్నారు.

ప్రజలమనిషి 'బాల కిష్టయ్య'



నవతెలంగాణ వనపర్తి : ఆదర్శప్రాయుడు, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య ప్రజల మనిషిని వనపర్తి జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు ప్రజాప్రతినిధులు అన్నారు. డాక్టర్ బాలకృష్ణయ్య 26వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ స్థానిక గాంధీ చౌక్ కమాన్ చౌరస్తాలోని బాలకృష్ణయ్య విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి జనజ్వాల, రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, బోయ మురళి మాటాడారు. డాక్టర్ బాల కిష్టయ్య మహా మనిషని, కారణ జన్ముడు, పేదల పెన్నిధిగా, ప్రజా డాక్టర్ గా, నిస్వార్థ పరుడిగా ప్రజల్లో పేరు ప్రఖ్యాతలు పొందారని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ లభించాలని తపించిన యోధుడు డాక్టర్ బాల కిష్టయ్య అన్నారు. వనపర్తి సంస్థానం లో వెనుకబడిన తరగతుల లో మొదటి ప్రజా డాక్టర్ ,ఆయన రజాకార్ల దౌర్జన్యాలను నిజాం ఆగడాలను సంస్థానాధీశుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర సమర యోధుడు గ్రంథాలయ ఉద్యమ నాయకుడు బాలకృష్ణయ్య అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. వనపర్తి సర్పంచిగా, మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా ఎన్నికై వనపర్తిని విద్యాపర్తి గా మార్చిన విజ్ఞాని, సమాజంలోని అనగారిన వర్గాలు బడుగు బలహీనవర్గాలు, మైనారిటీలు రైతులు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన యోధుడన్నారు. ప్రజల నాడి తెలిసిన ప్రజా డాక్టర్, పట్టుదల ఉన్న నాయకుడిగా ప్రతిభాశాలిగా ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో నిలిచిన ప్రజా బంధు ఆయనన్నారు. డాక్టరు బాల కిష్టయ్య బీసీ వెల్ఫేర్ చైర్మన్గా, ఆర్టీసీ గోల్కొండ చైర్మన్ గా, అసెంబ్లీ హౌస్ కమిటీ చైర్మన్ గా ఎన్నో పదవులను నిర్వహించినా నిత్యం ప్రజల హృదయాలలో ఉన్నటువంటి స్ఫూర్తి ఆయనదన్నారు. శ్రీ శ్రీ ని సన్మానం చేసి వనపర్తి ఖ్యాతిని పెంచిన అభ్యుదయవాది బాలకృష్ణయ్య అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ ఖాన్, గంధం నాగరాజు, బాలుటి బాలస్వామి, చుక్క రాములు, బోయ రామచంద్రయ్య, చిట్యాల రమేష్, బొజ్జి రెడ్డి, సింగనమోని లచ్చన్న, శరత్, హనుమంతు, పెంటన్న, తిరుపతి, ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి



జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్ బాల నాగయ్య

నవతెలంగాణ వనపర్తి : జిల్లా న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ ద్వారా అందుతున్న ఉచిత న్యాయ సేవలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చీఫ్ లీగల్ 8 డిఫెన్స్ కౌన్సిల్ ఎస్ బాల నాగయ్య సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు చట్టాలపై జాతీయ లోకాదాలతో ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ బాలయ్య నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయస్థానాలలో లోక్ అదాలకు ద్వారా కక్షిదారులకు అందించే ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. న్యాయస్థానంలో నిరుపేదలకు, మహిళలకు, ఎస్సీ, ఎస్ టి, దివ్యాంగులకు, ఇతర వర్గాల ప్రజలకు లోక్ అదాలకు ద్వారా ఉచిత న్యాయ సేవలను అందిస్తారని తెలిపారు. విద్యార్థులు వివిధ రంగాలతో పాటు న్యాయవ్యవస్థలోను పట్టు సాధించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు డి కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, రాఘవేందర్, పరశురాముడు, ఫణి భూషణ్, బాలకృష్ణ దయానంద్ విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఆకర్షణకు లోను కావొద్దు

- జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రాంబాబు



నవతెలంగాణ వనపర్తి : ఆడపిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరుల ఆకర్షణకు లోను కావద్దని జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రా బాబు సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం(మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్లో బాలల రక్షణపైన శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం. రాంబాబు మాట్లాడుతూ ఆడ పిల్లలు బాగా చదవాలని, ఎటువంటి ఆకర్షణలకు లోనుకాకుండా మనల్ని ఎదగకుండా చేసే పరిస్థితులను అధిగమిస్తూ సమాజాన్ని అర్థం చేసుకుని నిర్దిష్టమైన లక్ష్యం పెట్టుకుని చదువుకోవాలని సూచించారు. చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006, చిన్నతనంలో వివాహం చేసుకోవడం వల్ల రక్తహీనత ఏర్పడడం, పిల్లలను ఏ విధంగా చూసుకోవాలో అవగాహన లేకపోవడం, జీవితంలో ఉన్నత స్థితికి వెళ్లడానికి అవరోధం ఏర్పడడం, పి ఓ సి ఎస్ ఓ యాక్ట్ 2012 గురించి చెడుస్పర్శ ,మంచి స్పర్శ అంశాలపై విద్యార్థులకు వివరించారు. వివాహ వయసు రాకుండా ఎవరూ పెళ్లి ప్రస్తావన ఇంట్లో రాకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా ఇంట్లో 18 సంవత్సరాలకంటే ముందు పెళ్లి చేయాలని చూస్తే 1098 చైల్డ్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. బాలల పరిరక్షణ విభాగం ఎల్లప్పుడూ బాలల హక్కులను రక్షించడానికి తోడుగా ఉంటుందని తెలిపారు. అనంతరం బాలల సంరక్షణ అధికారి సురేందర్ మాట్లాడుతూ బాలల హక్కులు- అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఐక్యరాజ్య సమితి అందించిన 54 హక్కులను 4 ప్రధాన హక్కులుగా విభజించారని తెలిపారు. జీవించేహక్కు, రక్షణ పొందే హక్కు, బాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కులుగా రూపొందించారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సుకన్య సమృద్ధి యోజన, భేటీ బచావో భేటీ పడావో, అనాధ పిల్లలకు అందిస్తున్న ఆర్థిక సహాయం గురించి వివరించారు. పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా సమస్య ఉంటే 1098 ఉచిత ఫోన్ నంబర్ కి ఫోన్ చేసి చెప్పాలన్నారు. బాలల హక్కులు సవివరంగా వివరించారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ హెచ్ ఓ డి ఇందిరా ఝాన్సీ బాయి, అధ్యాపకులు గౌరీశ్రీ, సరస్వతి ,స్రవంతి, ప్రవీణ్ డి సి పి యు నరేందర్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాలకిష్టయ్య వర్ధంతి



నవతెలంగాణ- వనపర్తి రూరల్
వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహానికి బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ గా ప్రజలకు ఉచితంగా సేవలు అందించి జిల్లా ప్రజల మన్ననలు అందుకున్న ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య సేవలు మరువలేని, బీద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి ఎమ్మెల్యేగా జిల్లా ప్రజల ప్రేమను సంపాదించిన గొప్ప డాక్టర్ మానవతా వదాని వారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గారికి గట్టు యాదవ్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి కౌన్సిలర్లు ,ఇండియన్ తిరుమల్ స్టార్ రహీమ్, డి శేఖర్, యూత్ ప్రెసిడెంట్ సూర్యవంశం, గిరి, నాయకులు నందిమల్ల రమేష్ ,చిట్యాల రాము, కుమార్ ,గంధం కృష్ణయ్య, ఉండెకోటి లక్ష్మయ్య, రాజోలు ,నిరంజన్ ఖాదర్ ,విష్ణువర్ధన్ రెడ్డి ,శ్రీను గోర్ల ప్రేమ్, సిరివాటి ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలి

- డిఆర్డిఓ నర్సింగ్ రావు



నవతెలంగాణ కందనూలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డిఆర్డిఓ నర్సింగ్ రావు సూచించారు. శనివారం ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మంది రంలో హాల్లో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై తహశీల్దార్లు, డి.టి లు, బి.యల్. ఒ సూపర్వైజర్ లతో ఓటరు జాబితా తయారు పై జిల్లాస్థాయి శిక్షణ తరగతులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన యువతకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించాలని, వచ్చిన దరఖాస్తులను మాత్రం చాలా జాగ్రత్తగా పరిశీలించి అర్హులందరికీ ఓటరు జాబితాలో నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. నమోదు కావచ్చు తొలగింపు లేదా పోలింగ్ స్టేషన్ మార్పు చేర్పులు ప్రతిదీ నిబంధనలు, ఒక పద్ధతి ప్రకారం జరగాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా ఓటరు జాబితా నుండి చనిపోయిన వారి పేర్లు తొలగించ వద్దని, తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్.ఎస్.ఆర్ 2024 ప్రకారం డిసెంబర్ 20 నుండి జనవరి 5 వరకు పోలింగ్ స్టేషన్ ల పునర్వ్యవస్థీకరణ, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సవరించే ప్రక్రియ చేపట్టాలన్నారు. జనవరి 6 న ముసాయిదా జాబితా ప్రచురించాలని, 6వ తేది నుండి జనవరి 22 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఫిబ్రవరి 2 వరకు అన్ని ఫిర్యాదులు పరిష్కరించి 6వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు కమిషన్ కు పంపించాలన్నారు. ఫిబ్రవరి 8వ 2024 న ఓటరు తుది జాబిత ప్రకటించాల్సి ఉంటుందని తెలియజేశారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి యువత ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ డిస్టిక్ మేనేజర్ నరేష్ ఓటర్ల నమోదు డిలీషన్ మార్పులు చేర్పుల అంశాలపై శిక్షణ అందించారు. ఎన్నికల సెక్షన్ డిప్యూటీ తహసిల్దార్ రఘు, ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షద్, తహశీల్దార్లు, డి.టి లు, బి.ఎల్. ఒ సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల చెంచులకు నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



ఎస్కే ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నల్లమల్ల చెంచులకు నిత్యవసర సరుకులు దుప్పట్లు మొదలు గున్నవి పంపిణీ చేయడం జరిగిందని యస్కే ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ సత్తయ్య శనివారం తెలిపారు. నల్లమల లోతట్టు ప్రాంతంలోనీ అగర్ల పెంట , పుల్లయ్యపల్లి, రాంపూర్ పెంట , ఫరహాబాద్ పెంట , మల్లాపూర్ వెంట, కొల్లం పెంట తదితర పెంటలలో నివాసముంటున్న చెంచులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో యస్కే ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ సత్తయ్య, జనరల్ సెక్రెటరీ కొల్లూరు భరత్, బీఎస్పీ పార్టీ ఆంధ్రప్రదేశ్ కో-ఆర్డినేటర్ బాలయ్య ,అమ్రాబాద్ తహసిల్దార్ అశోక్ , నాయబ్ తాసిల్దార్ రహుఫ్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు జక్క బాలకిష్టయ్య, దుమ్మల ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులు చట్టాల పై సమగ్ర అవగాహన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



రైతులు చట్టాలపై సమగ్ర అవగాహన పెపోందించుకోవాలని కొల్లాపూర్ కోర్టు ఇంఛార్జి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఆర్‌విఎస్ ఎస్,మిథున్ తేజ అన్నారు. శనివారం కొల్లాపూర్ నియోజక వర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పముల గ్రామంలో అగ్రి లీగల్ క్లినిక్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సోమ ,గురువారం, అగ్రి లీగల్ క్లినిక్ కు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ఏ సమస్య ఉన్న వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు పండించే పంటల నుంచి భూముల సమస్యల వరకు ఫిర్యాదు చేయవచ్చనని, సత్వరం పరిష్కరించే ఉంటే ఇక్కడే సలహాలు సూచనలు చెప్తారని ఆయన అన్నారు.ప్రతి రైతు వ్యవసాయ చట్టాల నుండి, పండించే పంటలు, కూరగాయలు తదితర విషయాలవరకుఅవగాహనపెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వసంత్ రెడ్డి, అడ్వకేట్ బాల స్వామి, సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ మేరుగు రాజు, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు గోవిందు, వ్యవసాయ విస్తరణ అధికారి జానకి రాములు. కొల్లాపూర్ కోర్టు సిబ్బంది హరికృష్ణ. అగ్రి లీగల్ క్లినిక్ వాలంటీర్స్ శ్రీనివాసులు, నాగరాజు, మదు, రైతులు మహేశ్వరం, చంద్రయ్య, శ్రీను, శివ, చిన్నయ్య, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించాలి.

ప్రతి విద్యార్థి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువుల్లో రాణించి ఉన్నత పదవులు అధిరోహించాలని, అలాగే చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు కొల్లాపూర్ కోర్టు ఇంఛార్జి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఆర్ వి ఎస్ ఎస్,మిథున్ తేజ సూచించారు.శనివారం కొల్లాపూర్ కోర్టు పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో.బార్ అసోసియేషన్ అధ్యక్షులు. కే వసంత రెడ్డి, అడ్వకేట్ బాలస్వామి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కొల్లాపూర్ కోర్టు సిబ్బంది హరికృష్ణ, అగ్రి లీగల్ క్లినిక్ పేర లీగల్ వాలంటీర్లు శ్రీనివాసులు నాగరాజు మదు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు ఇద్దరు బాలికలు



నవతెలంగాణ - తెలకపల్లి

ఇద్దరు బాలికలు అదృశ్యమై యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో ప్రత్యక్షమై చివరకు తల్లిదండ్రుల చెంతకు చేరిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై వసురాంనాయక్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మేకల నాగరాజు లక్ష్మీదేవి దంపతులకు చెందిన ఇద్దరు కూతుళ్ల భాగ్యమ్మ(16), మైనావతి (14)ఇద్దరు చిన్నారులు ఆగస్టు 20న ఇంటి నుండి బయలుదేరి అదృశ్యం కాగా తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదయింది. శుక్రవారం అదృశ్యమైన ఇద్దరు చిన్నారులు యాదాద్రి భువనగిరి జిల్లాలలోని చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో ఉన్నట్లు ఆ గ్రామానికి చెందిన స్థానికులు చిన్నారులను పాఠశాలలో చేర్పించేందుకు వెళ్లగా పాఠశాల ఉపాధ్యాయులు వివరాలు తెలుసుకొని పోలీసులకు, తల్లిదండ్రులకు టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చిన్నారులను తీసుకువచ్చినట్లు ఎస్ఐ తెలిపారు చిన్నారులను అడగగా మానసికంగా ఇబ్బంది అయి వెళ్లినట్లు వారు తెలిపినట్లు ఎస్సై తెలిపారు చివరకు శనివారం ఇద్దరు చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ వసురాం నాయక్ తెలిపారు .

చెస్ రాష్ట్రస్థాయికి వైష్ణవి ఎంపిక

నవ తెలంగాణ- కందనూలు



ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన 67వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ చెస్ టోర్నమెంట్ కం సెలక్షన్లలో నాగర్ కర్నూల్ క్రీడాకారిని వైష్ణవి మంచి ప్రతిభను కనబరిచి 18 న మంచిర్యాలజిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ టర్నమెంట్ కు ఎంపికైనందుకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సారు ,జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాండు ,జిల్లా ఎస్ పి సి సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ ప్రత్యేకంగా క్రీడాకారుని మరియు కోచ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా..

- సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడతానని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ నరసమ్మ(45) అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లేష్, చంద్రయ్య, గ్రామ నాయకులు శ్రీశైలం, రాజు, పగడాల అంజయ్య, దుబ్బ శివ, పగడాల రాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులకు ఉపయోగపడని

ఉచిత బస్సు ప్రయాణం

- రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేదు





నవతెలంగాణ- అచ్చంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఏరియాలో అటవీ ప్రాంతంలో నివాసముంటున్న చెంచు గిరిజనులకు ఉపయోగం లేకుండా ఉంది. నియోజకవర్గంలో గిరిజన తండాలు, ఏజెన్సీ పల్లెలు, చెంచుపెంటలు అధికంగా ఉన్నాయి. అప్పాపూర్, పుల్లయ్యపల్లి పెంట, మల్లాపూర్ పెంట, ఈర్ల పెంట, డి మొలకల, సంగిడి గుండాల, బౌరాపూర్ పెంట , అగర్ల పెంట మొదలగు చెంచు పెంటలలో నివాసం ఉంటున్న చెంచు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రయోజనం లేకుండా ఉంది. పాలకులు అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లోని చెంచు పెంటలకు బస సౌకర్యం కల్పిస్తే మహాలక్ష్మి పథకం చెంచులకు వరంగా మారనుంది. అధికారులు ఈ దిశగా ఆలోచన చేయాలని చెంచులు కోరుతున్నారు. అదేవిధంగా అచ్చంపేట డిపో పరిధిలోని చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేదు. బలమూరు మండలం మంగలకుంటపల్లికి రోడ్ సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేదు. లింగాల మండలంలోని చెన్నంపల్లి పద్మనపల్లి ఎర్రపెంట గ్రామాలకు రోడ్ సౌకర్యం ఉంది బస్సు సౌకర్యం లేదు. ఉచిత బస్సు ప్రయాణం లోచుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గిరిజన తండాలను ఏజెన్సీ ప్రాంతాలలో నివాసం ఉంటున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నోచుకోవడం లేదు. ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి రోడ్ సౌకర్యం కలిగిన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కందనూలు :డిసెంబర్,16 నుండి జనవరి,26 వరకు నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే కోరారు.శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో బిజెపి రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బండారు శృతితో కలిసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార వాహనాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందించేందుకు గాను భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు 16న సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ నుండి వర్చువల్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాలో నేడు ప్రారంభం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం తరపున బండారు శృతి నాగర్ కర్నూల్ జిల్లాకు నియమించి నట్లు తెలిపారు. ఈ యాత్ర కొరకు జిల్లాకు 6 ఐ.ఈ.సి. (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్) వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



ఒక్కో వాహనం ద్వారా రోజుకు రెండు నుండి మూడు గ్రామాలు లేదా మున్సిపాలిటీ వార్డుల వారీగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ 17 రకాల పథకాలను ప్రచారం చేయడం జరుగుతుంది. అర్హత ఉండి ఈ పథకాలను ఇప్పట వరకూ పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక నోడల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామాల తో పాటు మున్సిపాలిటీ పరిధిలో సైతం లబ్ధిదారులను గుర్తించటం, లబ్ది చేకూర్చడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం గా తెలియజేశారు. గ్రామాల్లో సందర్శించి ప్రధాని ఇచ్చిన రికార్డింగ్ వీడియో ను ప్రదర్శించటం, కేంద్ర పథకాలను పొందిన లబ్ధిదా రులతో మాట్లాడించటం, అర్హులను గుర్తించటం వారికి అవగాహన కల్పించటం జరుగు తుంది. ప్రజలను భాగస్వాములను చేస్తూ పాఠశా లల్లో సైతం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం వంటివి ఇందులో భాగంగా పేర్కొన్నారు. రైతుల పొలాల్లో భూసారం, సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన , పారిశుధ్యం, వైద్య సలహాలు, మొక్కలు నాటడం ఇందులో భాగంగా ఉంటాయని తెలిపారు. 461 గ్రామ పంచాయతీల తో పాటు నాలుగు మున్సిపాలిటీల మున్సిపల్ వార్డులలో సైతం ఈ యాత్ర నిర్వహిం చటం జరుగుతుందని ఇందుకు రూట్ మ్యాప్ తయారు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సంబధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బండారు శృతి మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయి 2947 నాటికి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్నందున అప్పటి వరకు అభివృద్ధి చెందిన దేశం గా ప్రకటించుకునే విధంగా ప్రతి ఒక్కరూ అన్ని అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వాటిని ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాతను నాగర్ కర్నూలు జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి : ఏపీఎం

నవతెలంగాణ- తెలకపల్లి

మహిళా సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం నందు తెలకపల్లి మండల మహిళా సమాఖ్య పరిధిలో ఉన్నటువంటి 32 గ్రామ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏలు, గ్రామ సంఘం అసిస్టెంట్లులకు ఎన్నారైలెం ద్వారా వీ పి ఆర్ పి పై రిఫ్రెష్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ సంఘంలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘంలోని ప్రతి సభ్యురాలు యొక్క ఎన్ టైటిల్మెంట్ అర్హతను బట్టి సభ్యురాలు కావలసిన వనరులను ఈ వీ పి ఆర్ పి(గ్రామీణ పేదరికం తగ్గింపు ప్రణాళిక,) ద్వారా (ఎన్ ఆర్ ఎల్ ఎం)సైట్ లో నమోదు చేయాలని మరియు కస్టమర్ హైరింగ్ సెంటర్ మన మండల సమైక్యలో ట్రాక్టర్ సహాయంతో తక్కువ ధరకు పొలం దున్నడానికి ఉన్న పేద మహిళలు ఉపయోగించుకోవాలని వివోఏ లకు ఏపిఎం నిరంజన్ తెలిపారు. అట్లాగే అన్ని యాప్ లలో సకాలంలో నమోదు చేయాలని 1) కన్వర్జేన్స్ యాప్ 2) బ్యాంక్ రీకన్సిలేషన్ సిస్టం యాప్ 3) ఎస్ హెచ్ జి అకౌంటింగ్ మరియు వివో అకౌంటింగ్ 4) మెంబర్ ఇన్సూరెన్స్ 5) లోకోస్ యాప్ 6) నాయకత్వ మార్పిడి స్వయం సహాయక సంఘాల యొక్క లీడర్లను కంప్యూటర్ యందు నమోదు చేయుట. శ్రీనిధి లోనులు పూర్తిస్థాయిలో రికవరీ 100శాతం చేయాలని మరియు సిఐఎఫ్ రికవరీ 25 తారీకు లోపల 100% రికవరీ చేయాలని చేయాలని అట్లాగే బ్యాంకు నుంచి సంవత్సరం టార్గెట్ 508 సంఘాలకు 18 కోట్ల 60 లక్షలు టార్గెట్ ఇవ్వగా ఈరోజు నాటికి 196 సంఘాలకు 16 కోట్ల 27 లక్షల 55000 సుమారు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు నిరంజన్ ,సుజాత, సుక్కునయ్య ,వివోఏలు రాజు నాయక్ ,సుధా, కాజాజీ. గిరిజ .అరుంధతి . ఉమా. ఫర్హాద్ బేగం ,రజిత, రేణుక ,నాగలక్ష్మివిజయ,బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఎలాంటి సమస్యఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుడుకుర్తి 'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వుమన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,షీ టీం అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియ జేశారు. మానవ



అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ , షీ టీం ఏ ఎస్ ఐ విజయలక్ష్మి , సభ్యులు వెంకటయ్య , వెంకట్ నాయక్, మానవ అక్రమ రవాణా నిరోధక వ్యవస్థ సభ్యులు శ్రీనివాసులు, రవిందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ ప్రకటనపై హర్షం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



తెలంగాణ ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ అమలు చేస్తామని శాసనసభలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసినట్లు సిపిఎస్‌టిఈ ఏ టిఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కమలేకర్ నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఈ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చిన కాంగ్రెస్ పార్టీని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు ఏకతాటిపై నిలబడి విజయ తీరాలకు చేర్చారని, గత రెండు దశాబ్దా లుగా ఉద్యోగుల పాలిట శాపంగా ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల వ్యవధిలోనే ఇంత గొప్ప నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అందరి జీవితాల్లో వెలుగులు నింపే పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు సిద్ధమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి యావత్ తెలంగాణ సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ పాలనా రంగంలో పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు సంఘం సభ్యులు శంకర్ రాథోడ్, మంద రమేష్,అస్రఫ్, రఘునాథ్ రెడ్డి, సతీశ్, జగదీష్, రాజేష్, లోకేష్ తదితరులు తెలిపారు.

పోలింగ్ నూతన కేంద్రాలను పరిశీలించాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎన్నికలు నిర్వహించేందుకు అనువుగా ఉన్న ప్రభుత్వ భవనాల వివరాలపై సంబంధిత అధికారులతో శనివారం తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు ఆయన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలోని తాండల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వచ్చి ఓటుహక్కు వినియోగించుకునేందుకు వ్యయ ప్రయాసాలకు గురవుతున్నట్లు గుర్తించి రవాణా సౌకర్యాలు ఉన్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు నూతన కేంద్రాల పరిశీలన, తొలగించాల్సిన కేంద్రాల వివరాలను అధికారులతో సమీక్షించినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎంఆర్ ఐ బాల్ రాజు, అధికారులు ఉన్నారు.



పాలకవర్గం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదు

- మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్



నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కల్వకుర్తి మున్సిపాలిటీ పాలకవర్గం పూర్తిగా విఫలం చెందిందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక నాయకులతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సమీపంలోని హరిహర టౌన్షిప్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో గత 15 రోజులు పొగ వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు అధికారులు పన్నులు వసూలు పై చూపే శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై చూపడం లేదని ఆయన మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ నుంచి పొగరు అవడం వల్ల అనేకమంది అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ ఎజాస్, బాలు నాయక్, తదితరులున్నారు.

పత్తిసాగు రైతులకు లాభదాయకం



నవతెలంగాణ- బిజినేపల్లి

రైతులు అధిక సాంద్రతలో పత్తిసాగు చేపడితే అధిక దిగుబడితో అధిక లాభాలు అర్జించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సూచించారు. మండలంలోని వసంతాపూర్ లో శని వారం జాతీయ పత్తి పరిశోధన స్థానం, నాగపూర్ వారి సౌజన్యంతో క్షేత్ర దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. అధిక సాంద్రతలో పత్తి సాగు చేపట్టం ద్వారా గులాబీ రంగు తెగులుతో పాటు ఇతర తెగ ళ్ళ ఉద్పత్తి తక్కువగా ఉంటుందన్నారు. అలాగే పంట కాలం తక్కువగా ఉండడం వల్ల వెంటనే రెండో వంట సాగు చేసుకునే అవకాశం ఉంటుం దన్నారు.కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు బి.రాజశేఖర్, లావణ్య ఓ.శైల తదితరులు ఉన్నారు.

ప్రమాద కరంగా ట్రాన్స్‌ఫార్మర్

- నిర్లక్ష్యం నీడలో విద్యుత్ శాఖ
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డు లోని ప్రధాన రహదారికి అనుకొని నిత్యం వేలాదిమంది సంచరించే ప్రధాన రహదారికి పక్కనే విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల ఎలాంటి కంచే లేకుండా ట్రాన్స్ఫర్మర్ జంపర్లు చేతికందే ఎత్తులో బిగించారు. ఏదైనా ప్రమా దం సంభవించే ప్రమాదం ఉందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి ట్రాన్స్ఫారును ఎత్తులో ఏర్పాటు చేసి చుట్టూ కంచ వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అతిథి అధ్యాపక నియామకానికి ఆహ్వానం

బిజినపల్లి : పాలంలోని పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-2024 విద్యాసంవత్సరానికి డిగ్రీ విద్యార్థులకు ఫిజిక్స్ భోధించేందుకు అతిథి అధ్యాపకులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఫిజిక్స్ -1 పోస్టుకు గాను అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 18న సోమవారం సాయంత్రం 4 గంటల లోపు నేరుగా కళాశాలలో పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పీజీలో జనరల్ కేటగిరీ కి 55శాతం, ఎస్సీ,ఎస్టీ కి 50 శాతం పర్సెంటేజీ తో పాటు పి.హెచ్ డి, నెట్, సెట్ తో పాటు బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

ధరణి సమస్యలు పరిష్కరించండి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
ధరణి, రెవెన్యూ , ఇనాం భూములకు సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టి పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసిల్దార్లకు ఆదేశించారు. శనివారము ఐ డి ఓ సి కాన్ఫరెన్సు హాలు నందు అన్ని మండలాల తహసిల్దర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ దరణి, రెవెన్యూ ఇనాము భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలపై అదనపు సిబంధిని ఏర్పాటు చేసి ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క దరకాస్తు పై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేయాలనీ అన్నారు. డెత్ కేసులకు సంబంధించి (లీగల్ ఏర్) కుటుంబ సబ్యుల ధృవీకరణ పత్రం తప్పక ఉండాలన్నారు. భారత్ మాల క్రింద నష్టపోయిన రైతుల పరిహారం గురించి మాట్లాడారు. భారత్ మాల రహదారి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూములకు సంబంధించిన పెండింగ్ ఉన్న వాటిని వారం లోపు పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మండలాల వారిగాసంబందిత తహసిల్దర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే నెంబర్ల ప్రకారం వెరిఫై చేసి త్వరలో పూర్తి చేయాలనీ తహసిల్దార్లకు ఆదేశించారు. ఫార్మ్ 6,7,8 లకు సంబంధించి బి ఎల్ ఓ లతో సమావేశము ఏర్పాటు చేసి ఏ ఇ ఆర్ ఓ లాగిన్ లో పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు. డ్రాఫ్ట్ రోల్ కు ముందే ఫార్మ్స్ అన్నియు పూర్తి చేయాలనీ తహసిల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ , అన్ని మండలాల తాసిల్దారులు , సెక్షన్ సుపరింటెన్డేంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



గట్టు ;మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గ్రామంలోని ప్రజలు వాల్మీకి సోదరులు ఎమ్మెల్యే సతీమణి కి ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే సతీమణి కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ జెడ్పిటిసి బాసు శ్యామల, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ తిక్కయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముని చంద్ర గౌడ్ వీరేష్ స్వామి దానప్ప విరుపాక్షి రెడ్డి నీలకంఠారెడ్డి వేమారెడ్డి రామిరెడ్డి లింగన్న నరసింహ వెంకటేష్ ఆంజనేయులు రామాంజనేయులు గుండ్ల ఆంజనేయులు పుల్లయ్య గుడిసె నరసింహులు శివప్ప గురన్న నాగరాజు వీరేష బడే సాబ్గౌడ్ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు.

నర్సరీలోని పనులను పూర్తి చేయాలి

• మండల అభివృద్ధి అధికారి రమణారావు



నవ తెలంగాణ- ఉండవెల్లి
ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు పెంచేందుకు నర్సరీలను ఏర్పాటు చేసే మొక్కలు పెరుగుదల కోసం అన్ని పనులు పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. శనివారం మానవపాడు మండల పరిధిలోని అమరవాయి కల్వకుంట్ల గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి నర్సరీలోనూ పదివేల మొక్కలు తగ్గకుండా నర్సరీలోని ఏర్పాటు చేయాలని వర్మ కంపోస్ట్ ద్వారా బ్యాగు ఫిల్లింగు చేసి విత్తనాలు వేసి మొలకెత్తించేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నీటి వసతులు ఉన్న కేంద్రాల్లోని నర్సరీలను ఏర్పాటు చేసి సార అంతమైనా మట్టి ద్వారా బ్యాక్ ఫీలింగ్ చేసి మొక్కలు పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని వాడుకోరాడు. నాణ్యతమైన విత్తనాలతో పాటు నీటి సామర్థ్యం ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ నర్సరీలను పెంచాలని వారు కోరారు. వర్ష సేవకుని ద్వారా రిజిస్టర్ ఏర్పాటు చేసి నర్సరీ సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని వారు ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరగిద్దలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- గట్టు
మండలం ఆరగిద్ద గ్రామము లో శనివారం డాక్టర్ శాహీద్ అబ్దుల్ అన్సార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా బిపి షుగర్,ఇతర పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారాఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం పట్ల తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు బసన్న,హన్మంతు, బుడ్డన్న,,తిప్పన్న, దుబ్బన్న గోవిందు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..



వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న

• జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మ



గట్టు; మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మ హాజరై పూజా కార్యక్రమా లలో పాల్గొన్నారు....గ్రామస్థులు సరితమ్మను బారీ ఎత్తున స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖరరెడ్డి,సత్యనారాయణ,మధుసూదన్ బాబు,గట్టు కృష్ణ,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,రామలింగేశ్వర కాంళ్లే,అంతంపల్లి ఆంజనేయులు,రామకృష్ణ, నరసింహులు, దానయ్య,భాస్కర్ రెడ్డి,తిమ్మప్ప, ఓంకార్, ప్రకాశ్ గౌడ్,బల్గేర బజారన్న,ముకేరన్న,తుమ్మల పల్లి రవి నాయుడు, ఆంజనేయులు, మాచర్ల ప్రకాష్,ఆలూర్ రవి,ఆరగిద్ద బాలకృష్ణ,గురుపద,రమేష్,రాజేష్,సురేష్,బత్తలయ్య,శేఖర్ గౌడ్,వెంకటేష్,ఇసాక్,తిరుమల్, రామకృష్ణ,అల్వాల రాజశేఖరరెడ్డి, సద్దనోముపల్లి గోపాల్,కరాటే సత్యం, నరేందర్ రెడ్డి,మేడమ్ రామకృష్ణ, సోమశేఖర రెడ్డి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, తదితరులు ఉన్నారు

నీటిపారుదల శాఖ ఏఈ పై దాడిని ఖండిస్తూ ధర్నా

• దోషుల పై చర్యల కొరకు కలెక్టరుకు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
15.12.2024 నాడు మానవపాడు శివారులో ఆర్డీఎస్ మెయిన్ కాలువ పై మానవపాడు కు చెందిన ఒక వ్యక్తి అక్రమ నీటి మోటారు వాడుతూ, కాల్వ పై సర్వీస్ రోడ్డును తవ్వి, రాళ్ల అడ్డంపెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించిన ఆ వ్యక్తిని ప్రశ్నించిన మన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.%రా%. వరుణ్ కుమార్ గారిని, అకారణంగా దూషిస్తూ గొడవపడ్డాడు, అక్కడనుండి మన పాడు దారి గుండా శాంతినగర్ వెళ్లే దారిలో, సదరు వ్యక్తి ఫోన్ ద్వారా మానపాడు గ్రామానికి సమాచారం ఇవ్వడంతో వాళ్ల మనసులు మనపాడు విలేజ్ నడి గ్రామంలో బోయవాసు, బీచుపల్లి అనే వ్యక్తులు రోడ్డుకు అడ్డగించి మన %రాజుజు% గారిని కొట్టడం జరిగింది. తీవ్రమైన గాయాలతో హాస్పిటల్లో చేరారు, ఇప్పటివరకు వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేదని వైద్యులు సూచించారు. అయితే ఈరోజు మానవపాడు పోలీస్ స్టేషన్లో మా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ విజయ్ కుమార్ రెడ్డి స్టేషన్ లో కేసు ఫైల్ చేయడ%శీ%. నీటిపారుదల శాఖ ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సర్కిల్ ఆఫీసు, %జజు% ఆఫీసులలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు భవిష్యత్తులో ఇలాంటి దాడులను ఖండిస్తూ, ఉద్యోగులపై ఇలాంటి నీచమైన చర్యలను, తీవ్రంగా నిరసిస్తూ, ఇలాంటి భయభ్రాంతులకు గురిచేసిన సదరు వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు గౌరవనీయులు వల్లూరు క్రాంతి జిల్లా కలెక్టర్ గారికి, చీఫ్ ఇంజనీర్ శ్రీ రఘునాథ రావు గారికి , పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్ ఎస్పీసీ శ్రీనివాసరావు గారికి వినతి పత్రాలు ఇస్తూ, దోషులను అరెస్టు చేసేంతవరకు దశల వారి ఉద్యమం చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ.కే. వెంకట రాజారెడ్డి, శ్రీ. బీజాపూర్ ఆనంద్, శ్రీ. విష్ణు, సహాధ్యక్షులు శ్రీ. సతీష్ కుమార్ అధ్యక్షులు ఏ ఈఈ అసోసియేషన్ మరియు వనవాడ రమేష్ కుమార్, సిపిఎస్ ఎంప్లాయిస్ ట్రెజరర్, వెంకట్రాంరెడ్డి బషీర్ అనంత సుధారాణి వెంకటలక్ష్మి అరవింద బద్రుని సా బేగం డీజే వేణుగోపాల్ మదన్ క్రాంతి కుమార్ శ్రీనివాసులురమేష్ వర్క్ చార్జ్ సిబ్బంది, వివిధ డివిజన్లో సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.



ఈ నెల 30న లోక్అదాలత్

• లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం
• 20 సంవత్సరాల కేసు పరిష్కారం

నవ తెలంగాణ- అలంపూర్
ఈనెల 30వ తారీఖున అలంపూర్ జూనియర్ జూనియర్ సివిల్ కోర్టు నందు లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత తెలిపారు. శనివారం జూనియర్ సివిల్ కోర్ట్ నందు కమలాపురం కవిత ఆధ్వర్యంలో లోక్ అదాలత్ పై న్యాయవాదులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా జడ్జి కుశ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత, ఏఎస్పి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని, చిన్నచిన్న తగాదాల వల్ల వ్యక్తుల మధ్య ఘర్షణలు నెలకొనరాదని, వాటిని లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించటం వల్ల గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని సూచించారు. గత లోకదాలతో ఎక్కువ సంఖ్యలో కేసులను



పరిష్కరించడం జరిగిందని ఈ లోక్అదాలత్ లో కూడా క్రిమినల్, సివిలు ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేటట్లు కక్షిదారులకు అవగాహన కల్పించి వచ్చే సోమవారం నుండి కేసుల పరిష్కారం ప్రారంభించాలని సూచించారు.

20సంవత్సరాల కేసు పరిష్కారం.........
గద్వాల పరిధిలోని అనంతపురం గ్రామానికి చెందిన వ్యక్తుల మధ్య పొలంగట్ల దగ్గర నెలకొన్న తగాదాల్లో భాగంగా గత 20 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసును జూనియర్ జడ్జి కమలాపురం కవిత ఆధ్వర్యంలో జిల్లా జడ్జి కుశ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత కక్షిదారులతో మాట్లాడుతూ ఇరువురు మధ్య గొడవలు ఉండటంవల్ల కక్షిదారులతోపాటు, కుటుంబ సభ్యులకు కూడా మనశ్శాంతి లేకుండా పోతుందని, తగదల్లో రాజీ పడటం వల్ల ఇద్దరు వ్యక్తులు గెలిచినట్లు అవుతుందని, రానున్న తరాలకు కూడా ఆదర్శంగా ఉంటారని కక్షిదారులకు అవగాహన కల్పించి అక్కడికక్కడే కేసు పరిష్కారించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు డి.రాజు, శివశంకర్ గౌడ్, ఏజిపి నరసింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, న్యాయవాదులు నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి సురేష్ కుమార్, రాజేశ్వరి, మధు, వెంకట్ రాములు, ఆంజనేయులు, మధుసూదన్, వెంకటేష్, గజేంద్ర గౌడ్, లోక్అదాలత్ ఇన్చార్జి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న న్యాయమూర్తులు....
జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను జిల్లా జడ్జి కుశ, సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత దర్శించుకున్నారు. వీరికి అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి సాదర స్వాగతం పలికి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలు ప్రత్యేక నిర్వహించారు.

చిన్నోనిపల్లి ఆర్ఆర్ సెంటర్ను పరిశీలన

నవతెలంగాణ - గట్టు
మండల పరిధిలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపునకు గురైన రైతులకు గ్రామస్థులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరితమ్మ శనివారం గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్నిరోజుల క్రితం ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో కేటాయించిన ప్లాట్ లలో ఇండ్ల నిర్మాణం జరుపుకుంటున్న గ్రామస్థులపై విద్యుత్ అధికారులు కేసులు నమోదు చేసినట్లు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ దృష్టికి నిర్వాస్థితులు తీసుకు వచ్చారు.అక్కడి నుంచి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి నిర్వస్థితుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సరితమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖరరెడ్డి,సత్యనారాయణ, మధుసూదన్ బాబు,గట్టు కృష్ణ,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, రామలింగేశ్వర కాంళ్లే, అంతంపల్లి ఆంజనేయులు, రామకృష్ణ, నరసింహులు,దానయ్య,భాస్కర్ రెడ్డి, తిమ్మప్ప, ఓంకార్, ప్రకాశ్ గౌడ్, బల్గేర బజారన్న,ముకేరన్న,తుమ్మల పల్లి రవి నాయుడు, ఆంజనేయులు, మాచర్ల ప్రకాష్, ఆలూర్ రవి,ఆరగిద్ద బాలకృష్ణ,గురుపద, రమేష్, రాజేష్,సురేష్, బత్తలయ్య,శేఖర్ గౌడ్, వెంకటేష్, ఇసాక్,తిరుమల్, రామకృష్ణ,అల్వాల



రాజశేఖరరెడ్డి, సద్దనోముపల్లి గోపాల్,కరాటే సత్యం, నరేందర్ రెడ్డి,మేడమ్ రామకృష్ణ, సోమశేఖర రెడ్డి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,బంగి నవీన్, తదితరులు ఉన్నారు.

డ్రైవర్ పులేందర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలి

• ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు
• ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు..
• తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూల్ డిపోను ముందంజలో ఉంచాలి
• అడిషనల్ ఎస్పీ రామేశ్వర్
• రీజనల్ మేనేజర్ శ్యామల

నవతెలంగాణ- కందనూలు
నాగర్ కర్నూల్ డిపోలో అవార్డు ఫంక్షన్ శనివారం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ రీజనల్ మేనేజర్,శ్యామల మేడం పాల్గొన్నారు.. గత 27 సంవత్సరాలు నుండి ఎలాంటి యాక్సిడెంట్ చేయకుండా విధులు నిర్వహిస్తున్న పులేందర్ రెడ్డి 150064 డ్రైవర్ కు ప్రశంసా పత్రం అందజేస్తూ శాలువాతో సన్మానం చేశారుఅదేవిధంగా హైయెస్ట్ ఇన్సెంటివ్ తెచ్చిన పదిమంది కండక్టర్లకు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగినది, డీజిల్ ఆదాచేసిన ఏడు మంది డ్రైవర్లకు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది ,ముగ్గురు టిం డ్రైవర్స్, కు ఎక్కువ ఇన్సెంటు తెచ్చినందుకు అవార్డు ఇవ్వడం జరిగింది ..బెస్ట్ మెకానిక్ గా బెస్ట్ శ్రామిక్ గా ఇద్దరికీ అవార్డు ఇవ్వడం జరిగింది మొత్తము 23 మందికి అవార్డ్స్ ఇవ్వడం



జరిగినది అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి ..లెఫ్ట్ సైడ్ బస్సు నడపాలి. ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు.. ట్రాఫిక్కు పెరిగిన దృష్ట్యా చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.

ప్రయాణికులు చెయ్యెత్తినచోట ఎక్కించుకోవాలి,..
రీజనల్ మేనేజర్ శ్యామల
కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ విధులు నిర్వహించాలి.. అదేవిధంగా డ్రైవర్లు ప్రయాణికులు అడిగిన చోట బస్సు ఆపి దింపాలని ఈపీకె పెంచాలి కే యం పి యల్ పెంచి నాగర్ కర్నూల్ డిపోను తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ ఎఫ్ భాస్కర్ బాల్ రెడ్డి ,వి ఎస్ నారాయణ బాబురావు ,పరశురాం ,రవికుమార్ సత్యం అవార్డ్స్ తీసుకున్న మైముదా, లక్ష్మీ, మహేశ్వరి జయమ్మ, సురేష్ డ్రైవర్లు సురేందర్ సత్యం ఆర్య రెడ్డి ఖాదర్ తిరుపతయ్య మెకానికులు శంకర్ పరుశురాం టీమ్ డ్రైవర్స్ దాదర్ బాషా బాలరాజు కేకే గౌడ్ అవార్డ్స్ తీసుకున్న వారిలో ఉన్నారు నాగర్కర్నూల్ డిపో ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగినది



నేడు ఆంజనేయస్వామి ఉత్సవాలు



నవతెలంగాణ- గట్టు
మండల పరిధిలోని నేడు మల్లంపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవాలు నిర్వహి స్తున్నట్లు సర్పంచ్ మాణిక్యమ్మ తెలియ జేశారు. స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవ అనం తరం రాత్రి 7 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవలయ కమిటీ సర్పంచ్ వారు తెలియజేశారు కనుక తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి హాని కలిగించకూడదని గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ తెలియజేశారు.

మాతా అంబా భవాని దేవాలయం



30వేల విరాళం

నవతెలంగాణ- గట్టు
కేంద్రంలోని ఉన్న శ్రీ శ్రీ మాతా అంబా భవాని దేవాలయం నందు శనివారం నాడు కీ శే . బసోది ఎంకప్ప కుమారుడు బసోది పెద్ద అంబాజీ రంగులు రవీందర్ భద్రన్న ప్రసాద్ వీరు దేవాలయానికి 30,000 విరాళం అందజేశారు. దేవాలయం కమిటీ వారికి ఎస్.ఎస్.కె సమాజ్ అధ్యక్షులు కేపీ అంబుసా కి శాలువాతో సన్మానించారు. వారితోపాటు పి శీను ,ఎం లక్ష్మణ్ ,ఎన్ వెంకటేష్, ఎం సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

టూవీలరును ఢీకొట్టిన ట్రాక్టర్

నవతెలంగాణ-ధరూరు
మండల పరిధిలోని వామనపల్లి గ్రామ సమీపంలో 32 నుండి వామనపల్లికి వచ్చే క్రమంలో శనివారం నాడు ఎక్సెల్ సూపర్ బండిని డాక్టర్ బీ కొట్టింది దీంతో వ్యక్తికి తీవ్ర గాయాలై కాలు చేయి విరగడం జరిగింది అదే సమయంలో అంబులెన్సుకి ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు వానపల్లి గ్రామ మార్గ మధ్యలో యాక్సిడెంట్ జరిగింది.



నేడు ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం



నవ తెలంగాణ- ఊట్కూర్

మక్తల్ పట్టణంలోని ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు అలాగే ఉదయం ఆరు నుండి ఉదయం 9 గంటల వరకు వాస్తు పూజ గణపతి హెూమం లక్ష్మీ సరస్వతి పూజ జరిగే కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు మక్తల్ కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు హాజరుకావాలని వారు కోరారు.

తొలగించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ లను విధుల్లోకి తీసుకోవాలి :సీఐటీయూ



నారాయణపేట టౌన్ ;గత ఆరు నెలలుగా నారాయణపేట పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న హెల్త్ మల్టీ పర్పస్ విధానంలో పని చేస్తు న్న నర్సింగ్ శిక్షణ పొందిన వారిని విధుల్లోకి రావద్దని మౌఖికంగా డిఎం అండ్ హెచ్‌ఓ తెలియజేయడం దారుణమని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ విమర్శించారు.తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శనివారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఏవో నరసింహారావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మే మాసంలో నోటిఫికేషన్ వేసి రూల్స్ ప్రకారమే జిల్లా కలెక్టర్ 200 లకు పైగా వచ్చిన దరఖాస్తులలో ఏడుగురిని మెరిట్ ప్రకారం నియమించారని నెలకు 27 వేల రు వేతనం ఇస్తామని ఆర్డర్ కాపీలు ఇచ్చారన్నారు. 5 మందిని జిల్లాలో ఎక్కడైనా సరే సర్దుబాటు చేసి వారి కుటుంబాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, కే. మంజుల,షేక్ ముస్కాన్,వెన్నెల, బి మంజుల మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష







నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన డిఎల్ఎస్సి సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు జిల్లా కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి పోలీసు, రెవెన్యూ, గనులు, భూగర్భ జలాల శాఖ అధికారులతో 13 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని, ఆయా మండలాల పరిధిలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరిగినా టాస్క్ ఫోర్స్ బృందంలోని తహసిల్దారులు, ఎస్ ఐ లు వెంటనే నియంత్రించి అరికట్టాలని సూచించారు. జిల్లాలో మన ఇసుక మన వాహనం ద్వారా చాలా సులభంగా ప్రజలు ఇసుకను తీసుకోవచ్చని, ప్రస్తుతం జిల్లాలో ఉన్న వర్కురు, మాగనూర్ రీచ్ లతో పాటు జిల్లా ప్రజలకు మరింత అందుబాటులో ఇసుకను రవాణా చేసేందుకు కొత్తగా మక్తల్ మండలంలోని చిట్యాల, అడవి సత్యారం రీచ్ లను ఏర్పాటు చేయాలని డిఎల్ఎస్సి ఛైర్మెన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధ్యక్షతన కమిటీ తీర్మానం చేసింది. అంతకు ముందు మైనింగ్ శాఖ ఏడి విజయ్ కుమార్ మాట్లాడుతు పట్టా భూముల్లో ఇసుకను తరలించడానికి డిఎల్ఎస్సి చైర్మన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు హాని కలిగించే పాయింట్లు అలాగే ఫిల్టర్ గుర్తించబడ్డాయని, వాటిలో కృష్ణా మండలం-టై రోడ్డు, చేగుంట, ముడుమల్, మాగనూరు, మక్తల్, చిట్యాల, మాగనూర్, మందిపల్లి, నేరేడ్‌గం, ఊట్కూరు మండలంలోనినాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి, సమస్తాపూర్, నారాయణపేట మండలంలోని శాసన్ పల్లి, పగిడిమర్రి, కొస్గి మండలంలో లింగాల్చేడ్, పెద్దాపూర్, నందిగామ, మన్నాపుర్, ధన్వాడ మండలంలోని గోటూరు, రాకొండ,మరికల్ మండలంలో ఎలిగండ్ల, జిన్నారం, చిత్తనూరు ఉన్నాయని వివరించారు. నీటి వసతి ఎక్కడ ఉంటుందో అక్కడే ఫిల్టర్ ఇసుక తయారు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఫిల్టర్ ఇసుక తయారు చేసే ప్రాంతాలను రాయల్టీ ఇన్స్పెక్టర్ రమేష్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమావేశంలో అధికారులకు చూపించారు. ఫిల్టర్ ఇసుక అక్రమార్కులు, ట్రాన్స్‌పోర్టర్లపై రెవెన్యూ, పోలీసు శాఖ కేసులు నమోదు చేయాలని, ఫిల్టర్ ఇసుక రవాణాదారులు,వాహనాలపై వాల్టా చట్టం-2002, ఐపిసి ప్రకారం చైర్మన్, డిఎల్ఎస్సి ఆమోదంతో జరిమానా విధించడానికి అవసరమైన విధానాన్ని అనుసరించాలని మైనింగ్ శాఖ ఏడి కోరారు. గ్రావెల్/ఎర్త్ - స్థానిక అవసరాలు, కొనసాగుతున్న ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా గ్రావెల్ అనుమతుల జారీ కోసం జిల్లా అడ్మినిస్ట్రేషన్ తహశీల్దార్లందరికీ ఆదేశాలు జారీ చేసిందన్నారు. **అనంతరం కలెక్టర్ మాట్లాడుతు** జిల్లాలో మన ఇసుక వాహనం (ఎంఐవి) పురోగతి సాధిస్తుందని, అవసరమైతే మన ఇసుక మన వాహనం ద్వారా సరఫరా చేస్తున్న ఇసుక ధరను తగ్గించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మన ఇసుక వాహనం సీజీజీ సహకారంతో జిల్లా పరిపాలన ద్వారా ప్రాంతాలలో ఆన్‌లైన్ మోడ్ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. అవసరమైన ఆర్డర్లు, ట్రాక్టర్ యజమాని, కాంట్రాక్టర్లను పెంచడం ద్వారా వినియోగదారుల మధ్య సమీకరణ పెరుగుతుందన్నారు. ఆర్డర్లు అవసరం - నాసిరకం ఇసుక నాణ్యత- ప్రాంతాన్ని మార్చాలని, కొత్త టిప్పర్లు, ట్రాక్టర్లు ఎం ఐ వి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మన ఇసుక వాహనం పోర్టల్‌లో ప్రతి క్యూబిక్ మీటర్ విక్రయ ధర 600 రూపాయలు నిర్ణయించబడిందని, ప్రతి క్యూబిక్ మీటర్ రేటును కమిటీ ఆమోదించాలన్నారు. ఇసుకతో ముడిపడి ఉన్న భూమిని స్థానికంగా బోధ్ ఇసుక అని పిలుస్తారని, మాగనూరు, మక్తల్ మండలాల్లో ఇది విస్తరించిందని కలెక్టర్ చెప్పారు. ఇది ఇటుక బట్టీ పరిశ్రమలో ఉపయోగపడుతుందని, నిర్మాణానికి ఉపయోగపడదని, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ప్రతి టిప్పర్ (10టైర్లు) ధర రూ.3000 గా నిర్ణయించిందని, రేటు ధర కమిటీ ద్వారా ధృవీకరించబడుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలోఎస్పి యోగేష్ గౌతమ్ మాట్లాడుతు ఇసుక రీచ్ లను ఎప్పటికప్పుడు ఆయా పరిధిలోని సీఐ లు, ఎస్ ఐ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. అయితే ఆన్లైన్ ద్వారా తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన అనుమతి పత్రాలను తహసిల్దార్ లు ఎస్. ఐ లకు కూడా పంపాలని సూచి ంచారు. టాస్క్ ఫోర్స్ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేయాలన్నారు. చివరగా సమావేశంలో రాయల్టీ ఇన్స్పెక్టర్ రమేష్ మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుకను ఎలా పొందాలి రీచ్ ల నుంచి ఇసుకను తరలించే సమయం నుంచి ఇసుక యజమానికి చేరిన తర్వాత యజమాని సెల్ ఫోన్ కి వచ్చే సందేశం వరకు జరిగే ప్రక్రియను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలోని సి ఐలు, ఎస్ ఐ లు,ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను తప్పకుండా పాఠశాలకు పంపించాలి

- శనివారం తల్లిదండ్రుల సమావేశ నిర్వహణ.
- ప్రధానోపాధ్యాయులు మల్లేష్.



నవతెలంగాణ నర్వ:బడిలో చదువుతున్న ప్రతి విద్యార్థిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ సూచించారు.శనివారం ప్రాథమిక పాఠశాల,నర్వ యందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ సమావేశానికి పాఠశాల చైర్మన్,వైస్ చైర్మన్,సభ్యులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావటం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తొలిమెట్టు లో భాగంగా నిర్వహిస్తున్న బోధనాభ్యాసన లో విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులు వివరించటం జరిగింది. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన వర్క్ షీట్స్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ఇంటి దగ్గర సాధన చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.పాఠశాలలో నిర్వహించే ప్రతి సమావేశానికి తల్లిదండ్రులు తప్పకుండా హాజరు అయి విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి తమ విలువైన సలహాలు,సూచనలు అందించాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లల కోసం,వారి భవిష్యత్తు కోసం బాధ్యతగా నెలలో కనీసం ఒకరోజు సమయం కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్.అయ్యన్న, వైస్ చైర్మన్ యం.రాధ,ఉపాధ్యాయులు రాజేష్, హరిశంకర్,తల్లిదండ్రులు పెద్దింటి విష్ణువర్ధన్, ఖాజాపటేల్,నర్సిములు,వెంకటన్న, నజీర్,అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీకి రక్తదానం



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ కు చెందిన బతుకప్ప కుమార్తె అయినటువంటి కస్తూరి (గర్భిణీ స్త్రీకి) రక్తం తక్కువగా ఉందని నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంది అక్కడి వైద్యులు ఏ పాజిటివ్ రక్తదానం కావాలి అని కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతన్ పల్లి శివప్రసాద్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా శక్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అయినటువంటి నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ అధ్యక్షులు శ్రావణ్ రవి సత్యనారాయణరెడ్డిస్పందించి ఎ ప్లస్ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు

శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్ విడుదల



మల్దకల్: మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నడిగడ్డ భక్తుల ఇలవేల్పు అయిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను శనివారం దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. సందర్భంగా ప్రహ్లాద రావు మాట్లాడుతూ డిసెంబర్ 17 నుండి జనవరి ఒకటి వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో లి24న కళ్యాణోత్సవం, 25న తెప్పోత్సవం, 26న రథోత్సవంలి జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్ మధుసూదనాచారి, రమేష్, రవి, నాగరాజు శర్మ చంద్రశేఖర రావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన పిల్లల భవితకు బాట వేద్దాం

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి



ఊట్కూర్;సమన్వయంతో పనిచేసి మన పిల్లల భ విత కు బాట వేదం అని నిల్ గుర్తి గ్రామ ఎంపీయుపి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం శనివారం పరిధిలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయుపిఎస్ పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులతో చర్చించారు . ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలు తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు దీనితో తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి సమిష్టి గా కృషి చేసి ప్రణాళికలు వేసుకుందాం అని, ప్రస్తుతం కొనసాగుతున్న ఎఫ్ఎల్ ఎన్ ఉన్నతి కార్యక్రమ అమలు తీరు గురుంచి అలాగే వర్క్ షిట్ ల ప్రాముఖ్యత, మూల్యాంకనం విధానం గురుంచి వివరించడం జరిగింది విద్యార్థుల హాజరు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా నమోదు చేయటం జరుగుతుంది అని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా సమయానికి పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్న పొర్ల గ్రామంలో



మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల చేత లైబ్రరీ పుస్తకాలను చదివించారు విద్యార్థులు కథలు పద్యాలు చదివి వినిపించారు చక్కగా చెప్పిన విద్యార్థులకు అభినందించారు ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితాలో తొలగించాలి





నవతెలంగాణ నారాయణ పేట టౌన్ ఏ:-

ఓటరు జాబితాలో నుంచి చనిపోయిన వారి పేర్లను తొలగించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తహసిల్దార్ సూపర్ వైజర్, బిఎల్ ఓ ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం తయారు చేసే ఓటరు జాబితాలో తప్పులు ఏమి ఉండరాదన్నారు. ముఖ్యంగా చనిపోయిన వారి పేర్లు, ఒకే ప్రాంతంలో ఒక్కరికే రెండు ఓట్లు ఉండ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చనిపోయిన వారి పేర్లను ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీలని విచారించిన తర్వాతే తొలగించాలన్నారు. ఈ పేర్ల తొలగింపు విషయంలో సూపర్ వైజర్లు, బిఎల్ ఓ లు ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఓటరు నమోదు, జాబితాకు సంబంధించిన పెండింగ్ పత్రాలను పూర్తి చేయాలన్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ లు ఇవ్వక పోవడం వల్ల చాలా వ్యత్యాసం వస్తుందన్నారు. మండలంలోని కొండాపూర్ లో కొందరు గత ఐదు సంవత్సరాలుగా నివాసం లేని వాళ్ళ పేర్లు కూడా జాబితాలో అలాగే ఉన్నాయని, వాటిని తొలగించాలన్నారు. కాగా జిల్లాలో వందేళ్లకు పైబడి వయసు కలిగిన ఓటర్లు 900 మంది ఉన్నారని, ఇందులో ఎంత నిజం అనేది సూపర్ వైజర్లు, బిఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. వాస్తవానికి ఆ వయస్సు కలిగిన వారు ఉంటే కచ్చితమైన నిర్ధారణ అవసరం అన్నారు. జనవరి 1 నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. జనవరి 1 తర్వాత ఏప్రిల్ 1 తర్వాత కూడా 18 ఏళ్లు నిండితే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఒకే ఇంట్లో వందకు పైగా ఓటర్లు ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేసి ధ్రువీకరించాలని తెలిపారు. 1500 ఓటర్ల కంటే ఎక్కువ ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేస్తామని , గతంలో ఉన్న పోలింగ్ కేంద్రానికి సమీపంలోనే కొత్త పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దామరగిద్ద మండలంలోని మొగల్ మడక, మాగనూరు మండలంలోని వడ్వాట్ కేంద్రాలలో పోలింగ్ ఆలస్యంగా ముగిసిందని, ఇకపై అలాంటి సంఘటనలు జరగకుండా , అక్కడే రెండో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రెండు పోలింగ్ స్టేషన్లు తమకు దూరం అవుతున్నాయనే ఫిర్యాదులు వచ్చాయని వాటిలో భీమండీ కాలనీ, రెండోది మక్తల్ మండలం చందాపూర్ ఉన్నాయన్నారు. ఇలా ప్రతీ అంశాలను, సూచనలను గుర్తు పెట్టుకొని ఓటరు జాబితాను సవరించాలని, ఇకపై అన్ని అర్హతలున్నా మాకు ఓటు హక్కు రాలేదనే మాట జిల్లాలో వినిపించకూడదని, ఫిబ్రవరి 8న ప్రచురించే తుది ఓటరు కొత్త జాబితాలో ఎలాంటి సమస్యా ఉండరాదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్లు మాయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఆర్. డి. ఓ. రాంచందర్,జిల్లాకు చెందిన అన్ని మండల తహసిల్దార్లు , సూపర్ వైజర్లు, బి ఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి

- కాని స్టేబుల్ సురేందర్ గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని కానిస్టేబుల్ సురేంద్ర గౌడ్ అన్నారు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్నపోర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళల పై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడం వల్ల నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని సూచించారు ఆటలు ఆడటం వల్ల శారీరకదారోఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయన్నారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని విద్యార్థి దశలో సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు . మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమోత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్ తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థుల అభివృద్ధికి కృషి

- సర్పంచ్ రామ్మోహన్
- పాఠశాలలో పేరెంట్స్ సమావేశం

నవ తెలంగాణ నారాయణపేట టౌన్

నారాయణపేట మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్ గ్రామం లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయు ల సమావేశం నిర్వహిoచారు. ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమం తో ఆహ్వానం పలికారు. విద్యార్థుల తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంట్లో చదువు కొనే కార్నర్ ఏర్పాటు, విద్యార్థుల ప్రగతి మీద, హాజరు మీద చర్చించి రాబోయే నెల రోజులలో పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ అమలు గురించి హెడ్మాస్టర్ వై.జనార్దన్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్మోహన్, ఎంపీటీసీ బాలమణి బాలరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పం చాయతీ కార్యదర్శి నవిత, ఉపసర్పంచ్ బాలప్ప, ఎస్ఎమ్సీ చైర్మన్ జయప్రకాశ్ తల్లిదండ్రులు సాయిలు, దస్తప్ప, వెంకట్టప్ప, రాజేష్,శివలింగమ్మ, లక్ష్మి, సావిత్రి విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంధ్య, అక్షిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

- ఆహ్లాదకర వాతావరణంలో బోధన చేపట్టాలి
- ప్రణాళిక బద్ధంగా తరగతి బోధన జరగాలి.
- నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష





నవతెలంగాణ- కోస్గి..

ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా తరగతి బోధనను విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలోనే చేపట్టాలని , ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు వాని ప్రగతిని సమీక్షిస్తూ వివరించారు.ఎఫ్ ఎల్ ఎన్ అమలులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాత్ర ముఖ్యమని, తప్పనిసరిగా రోజూ రెండు పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ అమలు కై చేపట్టిన పద్ధతుల గురించి సవిస్తరంగా మానిటరింగ్ చేయాలన్నారు.ఆయా వివరాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ లో నమోదు చేయాలన్నారు.ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనా చేసి వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న ఉపాధ్యాయుల సపోర్టు, గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ప్రతీ వారం ఒక మండలంలోని అందరూ ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడుతానన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ అమలుకై ఆరు రాజీలేని సూత్రాలను తప్పనిసరిగా అమలుపరచాలని ఉన్నతి అమలులో కూడా ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలన్నారు.ఉపాధ్యాయుల డైరీ, ప్రాక్టీస్ కోసం పూర్తి సమయం ఇవ్వడంతోపాటు లైబ్రరీ వినియోగం జరగాలన్నారు.ఉన్నత పాఠశాలలో నాణ్యతా ప్రమాణాల మూల్యాంకనం కోసం ఈ వారం నుండే ప్యానెల్ ఇనస్పెక్షన్లు చేయాలని డీ ఈ ఓ ను ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థులకు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు, రోజూ వారీ స్పెషల్ క్లాసులను, ప్రాక్టీసు టెస్టులు బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఫోనిక్స్ అమలులో చాలా పాఠశాలలు మెరుగ్గా ఉన్నప్పటికీ, కొన్ని పాఠశాలల్లో మొక్కుబడిగా నిర్వహించి వదిలేశారన్నారు. ఫోనిక్స్ ద్వారా విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడతారని, అందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్లాన్ అనుగుణంగానే నేర్పాలన్నారు. వచ్చే వారంలో రెండ్రోజుల పాటు మరో మారు రిఫ్రెషర్ శిక్షణ చేపట్టనున్నామని అన్నారు.ప్రతీ పాఠశాలలో విద్యార్థుల భాష సామర్థ్యాలు మెరుగయ్యేందుకి మాత్రమే లైబ్రరీ పీరియడ్ ఉపయోగపడుతుందని, అందుకు అందరూ ఉపాధ్యాయులు చొరవ తీసుకుని ప్రతీ విద్యార్థి ధారాళంగా చదివేలా శిక్షణ ఇవ్వాలని, లైబ్రరీ పకడ్బందీగా అమలుపరచాలన్నారు. చాలా పాఠశాలల్లో పుస్తకాలు, వర్క్ బుక్స్ లేకపోవడం పట్ల డీ ఈ ఓ శ్రద్ధ తీసుకొని వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో అందరూ విద్యార్థులకు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని, అందుకు ప్రత్యేక అధికారిని నియుక్తులను చేయలన్నారు.ఉపాధ్యాయుల సహకారంతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని, అందుకు మెంటరింగ్ మానిటరింగ్ తప్పనిసరిగా స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహిం చాలన్నారు.మండల నోడల్ అధికారలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , డీ ఆర్ పీలు తప్పనిసరిగా పాఠశాల సందర్శన చేయాలని వాటి వివరాలు ఆప్ లో నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు.ఎఫ్.ఎల్.ఎన్ సరిగ్గా అమలు చేస్తూ తరగతిగది సామర్థ్యాలను సాధించినందుకు ఉపాధ్యాయులు నాగరాజు, రవీందర్, లక్ష్మీ, అఖిల ఖానమ్, రాధిక, సత్యనారాయణ లను అభినందించారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు చాలా మంచి లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయి. కాబట్టి 6-10 తరగతులకు సంబం ధించి ఉపాధ్యా యులు ప్రత్యేక చొరవ కనబరచాలన్నారు. హెల్పేర్ టీచేర నియామకం వల్ల చాలా పాఠశాలల్లో సబ్జెక్టు కొరతను అధిగమించామని డీ ఈ ఓ అన్నారు.ప్రతీ పక్షం రోజులకు ఒకసారి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, ఏ ఎం ఓ విద్యాసాగర్, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, ఎం ఎన్ ఓ శంకర్ నాయక్, సి హెచ్ ఎం లు, డిఆర్పీలు వీరుమల్లేష్, రాజునాయక్, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్,నరేందర్, అపర్ణ, రాఘవేందర్, జానకి రాములు, లక్ష్మణ్,రసీద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

